సమాచారం

నేడు శివపార్వతుల కల్యాణం నాటక ప్రదర్శన

వనస్థలిపురం: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం 6 గంటలకు వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణం పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం కార్యదర్శి సి.హెచ్.వి.ఆర్.కె.మూర్తి తెలిపారు. రాత్రి 10 గంటలకు సాహెబ్‌నగర్ వెంకటేశ్వరకాలనీ పార్కులో శ్రీ శివపార్వతుల కల్యాణం నాటకాన్ని ప్రదర్శిస్తామన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


పాదయాత్రలో పాల్గొన్న చేకోలేకర్ శ్రీనివాస్

మలక్‌పేట: రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేటకు తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం సలీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ... మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టిన బీఆర్‌ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పాదయాత్రకు ప్రజల నుంచి అన్యూహ స్పందన ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో నేతుల యాదిలాల్, భాస్కర్, సాయిరామ్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

షర్మిలతో వైఎస్సార్ చేపట్టిన సంక్షేమ పథకాల అమలు సాధ్యం

దిల్‌సుఖ్‌నగర్: రాష్ట్రంలో సంక్షేమం, సమానత్వం, స్వయం సమృద్ధి కోసం పనిచేస్తే వ్యక్తి వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత వై.ఎస్.షర్మిల అని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకురాలు తమలపాకుల హర్షిలత అన్నారు. షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం తొర్రూరు మండలం అవుతాపురం జరిగిన సమావేశంలో షర్మిలను ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా హర్షిలత మాట్లాడుతూ... షర్మిల స్ఫూర్తితో రంగారెడ్డి జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని బలోపేతం చేస్తానన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాలంటే వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికారంలో రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకురాళ్లు హేజ్రా, శైలజ, శిరిష, ఉష, రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తీసుకెళ్లండి

- ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పీఎస్‌లో 21 గుర్తు తెలియని బైక్‌లు
- పత్రాలు చూపించి.. పెండింగ్ చలానాలను చెల్లించాలి
- యజమానులకు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచన

నాగోలు: ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న గుర్తు తెలియని 21 వాహనాలకు సంబంధించి తగిన పత్రాను చూపి తీసుకెళ్లాలని ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ ఏపీబీజే8099, ఏపీ29సీ 4403, టీఎస్08ఎఫ్‌బీ1248, ఏపీ 31బీఎస్6180, ఏపీ29ఈ 7547, ఏపీ36 ఏబీ 9615, టీఎస్08ఈజే0086, ఏపీ09ఏపీ2970, ఏపీ11 ఏజే2907, ఏపీ11ఏఏ1364, ఏపీ29బీడబ్ల్యూ9072, టీఎస్08బీఎస్‌టీఆర్0340, ఏపీ10ఏఈ8752, ఏపీ10 ఏఎక్స్5887, టీఎస్08ఈయు0320, ఏపీ29జే 9799, ఏపీ 29హెచ్1861, ఏపీ28ఏఎస్0152, టీఎస్08ఎఫ్‌పీ4872, ఏపీ 29ఏఏ2871, ఏపీ29ఎస్6973 నంబర్ గల ద్విచక్ర వాహనలు తమ ఆధీనంలో ఉన్నాయని ఆయన వివరించారు. ఆయా ద్విచక్ర వాహనాలకు సంబంధించిన యజమానులు తగు ధ్రువీకరణ పత్రాలు చూపించి వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను క్లియర్ చేసి తీసుకువెళ్లాలని తెలిపారు. వివరాలకు ఫోన్: 040 2785 3927లో సంప్రదించాలని కోరారు.

శానిటేషన్‌పై నిర్లక్ష్యం తగదు



వనస్థలిపురం: కాలనీలలో సరిపడా పారిశుద్ధ్య కార్మికులు, అవసరమైన యంత్రాలు లేక చెత్త ఎక్కడికక్కడా పేరుకుపోతోందని, దుర్వాసన, దోమలతో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమలానగర్, భూలక్ష్మీ నగర్, హుడా సాయినగర్, ఆటో సాయినగర్, హైకోర్టుకాలనీలో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. సరిపడా సిబ్బందిని నియమించడంలో, యంత్రాలు సమకూర్చడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి శానిటేషన్ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన హెచ్చరించారు.


విద్యుత్ దీపాల అలంకరణలో మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయం


అక్బర్‌బాగ్ పల్టాన్‌లోని శ్రీహరిహరక్షేత్రం

శివరాత్రి ఉత్సవాలకు శైవ క్షేత్రాల ముస్తాబు

- నేటి రాత్రి జాగరణకు ప్రత్యేక ఏర్పాట్లు
- ఆలయాల వద్ద వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ
- రేపు వేడుకగా శివపార్వతుల కల్యాణం

మన్సూరాబాద్, దిల్‌సుఖ్‌నగర్: మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలోని శైవక్షేత్రాలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, ఉపవాస దీక్షలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆయా ఆలయాల వద్ద పటిష్ఠ వసతులు కల్పించారు. శనివారం రాత్రి జాగరణ చేసే భక్తుల కోసం దేవాలయాలతోపాటు పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

పెరిగిన పూలు, పండ్ల ధరలు...

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్, వివిధ ప్రధాన చౌరస్తాల్లోని పండ్లు, పూల దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. డిమాండ్ అధికంగా ఉండటంతో సాధరణ రోజుల కన్నా మూడింతలు అధిక ధరలకు విక్రయించారు.

◆ మహాశివరాత్రికి పూజ, ఉపవాసం కోసం ఉపయోగించే ఖర్జురాలు కిలో రూ. 150 నుంచి రూ. 200, పుచ్చకాయలు ఒక్కొంటికి రూ. 40 నుంచి రూ. 65 వరకు, ద్రాక్ష కిలో రూ. 70 నుంచి రూ. 120 వరకు విక్రయించారు. ఆరటిపండ్లు డజన్ రూ. 60, ఆపిల్ ఒక్కొంటికి రూ. 20 మొదలుకొని రూ. 25వరకు, కర్బూజ పండ్లు ఒకటి రూ. 40, మొరంగడ్డ కిలో రూ. 40 నుంచి రూ. 60 చొప్పున రెట్టింపు రేట్లతో విక్రయిస్తున్నారు.


సరూర్‌నగర్ ఆలయంలోని ఉమా మహేశ్వర స్వామి

◆ పూలు, ఇతర పూజా సామగ్రి ధరలకు సైతం రెక్కలొచ్చాయి. వీటికి సాధారణ రోజుల్లో ఉండే ధరలకంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారు. ధరలపై అధికారుల నియంత్రణ లేకపోవవడంతో వ్యాపారులు తమ ఇష్టారీతిగా ధరలను పెంచారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి: కాంగ్రెస్


ఆర్‌కేపురంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న చల్లా నర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో మూడో రోజు రామకృష్ణాపురం డివిజన్‌లోని యాదవ్ నగర్ కాలనీలో ప్రతి ఇంటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు బాబు, పీసీసీ కార్యదర్శి వంగేటి ప్రభాకర్ రెడ్డి, పార్టీ రామకృష్ణపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చిక్కుళ్ల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా నవ చండీ యాగం


యాగంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్–2లోని రేణుక రాజేశ్వరి పీఠము జగన్మాత దేవాలయంలో మొల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం రుద్ర సహిత నవ చండీ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు శంకరయ్యగౌడ్, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేష్ యాదవ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'భాష్యం' వార్షికోత్సవం

మన్సూరాబాద్: వనస్థలిపురంలోని భాష్యం స్కూల్ 12వ వార్షికోత్సవాన్ని మన్సూరాబాద్ ఫ్లలవి గార్డెన్స్‌లో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీధర్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ శోభ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జోనల్ ఇన్‌చార్జి అంకమరావు, హైస్కూల్ హెచ్‌ఎం సుజాత, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం హేమంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

క్రమబద్ధీకరణ పేరుతో పేదలతో వ్యాపారమా: బీజేపీ

హయత్‌నగర్: ఇంటి స్థలాలను క్రమబద్ధీకరిస్తామని ఆశ చూపి ప్రభుత్వ భూముల్లో ఇళ్లను నిర్మించుకున్న పేదల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసేందుకు ప్రభుత్వం నోటీసులు ఇస్తోందని... రెగ్యులరైజేషన్ పేరుతో పేదప్రజలతో ప్రభుత్వం వ్యాపారం చేస్తున్నదని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి దుయ్యబట్టారు. ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బంజారా కాలనీలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 59 జీఓ ప్రకారం ఇంటి స్థలాలను కర్మబద్ధీకరిస్తామని చిన్న చిన్న ఇండ్లలో నివసించే పేదల నుంచి దరఖాస్తులు తీసుకున్న అధికారులు మార్కెట్ రేటు కంటే అధికంగా రుసుము చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇస్తానని చెప్పిన ప్రభుత్వం వాటిని ఇవ్వక పోగా ఉచితంగా క్రమబద్ధీకరించాల్సిన ఇంటి స్థలాలపై లక్షలు వసూలు చేయడం సిగ్గు చేటన్నారు. రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు కొత్తగా రేషన్ కార్డులు గాని పింఛన్లు గానీ ఇవ్వలేదని, ప్రాజెక్టులపేరుతో ప్రజా ధనాన్ని దోచేశారని ఆరోపించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు బండారి భాస్కర్, గోవిందాచారి, జాంజ్యానాయక్, రఘుగౌడ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సామరంగారెడ్డి

డీసీపీ రూపేష్‌కు సన్మానం

మలక్‌పేట: సౌత్ ఈస్ట్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్. రూపేష్‌ను మలక్‌పేట కాంగ్రెస్ నేతలు శుక్రవారం మలక్‌పేటలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ డీసీపీని, మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ కసపరాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఫ్లై ఓవర్‌పై వాహనాలను అనుమతించాలి

లింగోజిగూడ: ఫ్లై ఓవర్‌కు అడ్డుగా ఉన్న భారీ గేట్స్ తొలగించి వెంటనే వాహనాలను అనుమతించాలని కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫోర్ లీడ్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందుల పడుతున్నామని పరిసర కాలనీల ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన శుక్రవారం కాలనీవాసులతో కలసి ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు, ఇటీవల పనులు పూర్తి చేసుకున్న చింతలకుంట నుంచి ఎల్‌బీనగర్‌కు వచ్చే ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... ట్రాఫిక్ తీవ్రతను తగ్గించేందుకూ డీ మార్ట్ వద్ద సర్వీస్ రోడ్డును వన్ వే చేసి బ్యానర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. చింతలకుంట నుంచి ఎల్‌బీనగర్ వచ్చే ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసుకున్న ఎన్నికల కోడ్ సాకుగా చూపి ప్రారంభించకుండా తాత్సరం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభివృద్ధి పనులు ఆగకూడదని కాలనీలలో కాలనీవాసులతో ఎలాగైతే ప్రారంభోత్సవాలు చేయిస్తున్నారో అలాగే ఫ్లై ఓవర్‌ను కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత మరోసారి అట్టహాసంగా ప్రారంభించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షుడు మల్లారపు శ్రీనివాస్, నేతలు శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఫ్లై ఓవర్‌ను పరిశీలిస్తున్న దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

అల్పాహారం పంపిణీ

మలక్‌పేట: బీఆర్‌ఎస్ పార్టీ ఎల్‌బీనగర్ మాజీ ఇన్‌చార్జి, వీ6 న్యూస్ చానల్ చైర్మన్, లయన్స్ క్లబ్ జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ కాచం సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మలక్‌పేట ఏరియా ఆస్పత్రి వద్ద అల్పాహారం పంపిణీ చేశారు. మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా కాచం సత్యనారాయణ అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ రీజనల్ చైర్‌పర్సన్ తాళ్ల అంజయ్య, క్లబ్ సభ్యులు రమేష్, మధుసూదన్ పాల్గొన్నారు.

మూసారంబాగ్ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి, పక్కన కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: డివిజన్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి రమేష్‌రెడ్డి, కార్పొరేటర్ శుక్రవారం శాలివాహనగర్‌లో జరిగిన పార్టీ కార్నర్ మీటింగ్‌కు హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయబావుటా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్తా పని చేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి గాయత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, జక్కా మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చందు, మహేందర్, దానమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో కార్పొరేటర్ పర్యటన


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: కోదండరాంనగర్ కాలనీలో గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. గడపగడపకూ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కాలనీవాసులు కోరారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. కాలనీ నేతలు నారాయణ, శ్రీకాంత్‌యాదవ్, అజయ్, విజయలక్ష్మి, నాయకులు దాసరి జయప్రకాష్, శ్రీనివాస్ చారి, గిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హస్తినాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి కార్పొరేటర్ సుజాతనాయక్ కాలనీలో మార్నింగ్ వాక్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నేతలు వేణుగోపాలచారి, అలీముద్దీన్, వినోద్, రఘు, జంగారెడ్డి, సయ్యద్‌పాషా, రాములుగౌడ్, శశి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కార్పొరేటర్ సుజాతనాయక్

రేషన్‌షాపుల్లో సమయ పాలన పాటించాలి

కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్: రేషన్ షాపుల నిర్వాహకులు సమయ పాలన పాటిస్తూ వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వ్యవహరించాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు రేషన్‌షాపులలో కార్పొరేటర్ సోషల్ ఆడిట్ తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. దుకాణాల వద్ద సరుకుల కోసం వచ్చిన పలువురు మహిళలను రేషన్ షాపుల వద్ద ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పేదల ఆకలి తీర్చడం కోసం వారి ఆహార భద్రత దృష్టిలో పెట్టుకొని రేషన్‌షాపుల ద్వారా బియ్యం, కిరోసిన్, చక్కెర వంటి నిత్యావసరాలు తక్కువ ధరకు పంపిణీ చేస్తున్నాన్నారు. షాపు నిర్వాహకులు వాటిని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని రేషన్‌షాపుల అవకతవకలు తన దృష్టికి వస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


వినియోగదారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

చంపాపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి


సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకున్న సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిలుక బస్తీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... త్వరలో కాలనీలో భూగర్భ డ్రైనేజీ విస్తరణ, అంతర్గత రహదారులు, కాలం చెల్లిన తాగునీటి పైప్‌లైన్ స్థానంలో నూతన పైపు, సీసీ కెమెరాలు, కాలనీ ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బస్తీ నేతలు నవీన్‌కుమార్, వెంకటేష్, రాజు, నాయకులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సద్ది సందీప్‌రెడ్డి, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ పుట్టినరోజు

ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు వాడవాడలా సంబరాలు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో మిఠాయిలు పంచారు. కేక్‌లను కట్ చేసి ప్రజలకు పంచుతూ సందడి చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్ భవిష్యత్‌లో దేశాన్ని పురోభివృద్ధివైపు తీసుకెళ్తారని ధీమా వ్యక్తం చేశారు.

– ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్


మన్సూరాబాద్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


సంబరాల్లో మూసారంబాగ్ మాజీ కార్పొరేటర్ తీగల సునరిత అజిత్‌రెడ్డి


అజంపురలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో హోం మంత్రి మహ్మమూద్ అలీ, అజంఅలీ


సింగరేణి కాలనీలో.. బీఆర్‌ఎస్ యాకత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి


అంధ బాలికలతో కలిసి వేడుకలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి


శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం చేస్తున్న ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్


అనాథ విద్యార్థులు భోజనం వడ్డిస్తున్న రాష్ట్ర టూరిజం దెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా